బాధితులకు అండగా సీఎంఆర్‌ఎఫ్

బాధితులకు ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే

దేవరకద్ర, మార్చి 7 : అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి దవాఖానల్లో చికిత్స పొందిన పేదలకు ప్ర భుత్వం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేస్తూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జీన్గు రాల గ్రామానికి చెందిన మహేశ్వరి ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో నిమ్స్ దవాఖానలో వైద్యచికిత్స పొందుతుంది. దీంతో సీఎంసహాయనిధికి దరఖా స్తు చేసుకోగా రూ.2.50లక్షల విలువ గల ఎల్‌వోసీ రావడంతో ఎమ్మెల్యే హైదరాబాద్‌లో బాధిత కుంటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సోదరభావంతో మెలగాలి : ఎమ్మెల్యే శ్రీహరి

జక్లేర్‌లో మసీదు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్ టౌన్, మార్చి 7 : కులమతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో మెలగాలని ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని జక్లేర్‌లో నిర్మించిన జామియా మసీదును ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లింలు మసీదులో ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మత పెద్దలు మసీదు ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

• ఎస్వీఎస్ దవాఖాన ఎండీ కే.జేరెడ్డి

వైద్యులకు పురస్కారం అందజేస్తున్న యాజమాన్యం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 7 : మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎస్వీఎస్ వైద్య కళాశాల, దవాఖాన ఎండీ కేజేరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ దవాఖాన ప్రాంగణంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు ఉచితంగా వైద్య, రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేలా గర్భసంచి ముఖద్వారా క్యాన్సర్‌ను నివారించే టీకాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోషి, సూపరింటెండెంట్ రమణారెడ్డి, చీఫ్ గెస్ట్ డాక్టర్ విజయలక్ష్మి, గైనకాలజీ హెచ్‌వోడీ సుధీర్‌బాబు, ప్రొఫెసర్ శిల్ప, శిల్పాజయరాం, సుహాసిని, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

ప్రారంభమైన పర్శవేదీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

జడ్చర్ల, మార్చి 7 : మండలంలోని కుర్వగడ్డపల్లి దగ్గరగల పర్శవేదీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అర్చకులు పర్శవేదీశ్వర స్వామికి రుద్రాభిషేకం చేసి హోమం నిర్వహించారు. ఆలయం దగ్గర నిర్మించిన గోశాలను గురువారం ప్రారంభించారు. శుక్రవారం శివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. శనివారం శకటోత్సవం నిర్వహించున్నట్లు నిర్వాహకులుపేరొ క్కొన్నారు.

నేడు మహాశివరాత్రి

మహబూబ్‌నగర్, మార్చి 7 : మహాశివరాత్రి వేడుకలకు ఆయా శివాలయాల్లో ఆలయాల కమిటీ సభ్యులు ఏర్పాట్ల పూర్తి చేశారు. జిల్లా కేంద్రంలోని పెద్ద శివాలయంతోపాటు పట్టణంలోని శివాలయాల్లో దర్శనానికి ఇబ్బందులు లేకుండా క్యూలు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో నీలకంఠస్వామి, మల్లికార్జునస్వామి ఆలయాల్లో వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. నేడు శివపార్వతుల కల్యాణం నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు.

వైభవంగా వారికోత్సవ పూజలు

మూసాపేట, మార్చి 7 : మండలంలోని పోల్కంపల్లిలో శారదాచంద్రమౌళీశ్వరస్వామి ఆలయ ఐదో వార్షికోత్సవ పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య ముందు గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ మండప ఆరాధన పూజ, ధ్వజారోహణం, ఏకాదశ రుద్రాభిషేకం, చండీ హోమంలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ నిర్వాహకులు తాము అని తాశ్రీకాంత్‌రెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజాపూర్, మార్చి 7 : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన రాజాపూర్ సమీపంలోని బ్రిడ్జిపై చోటు చేసుకున్నది. ఎస్సై రవి కథనం మేరకు గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతదేహంపై వాహనాలు వెళ్లడంతో శరీర భాగాలన్నీ ఛిద్రమైపోయాయి. దీంతో బ్రిడ్జిపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోగా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై ఖాకీ చొక్కా, గోధుమ కలర్ ప్యాంట్, బ్లూకలర్ డ్రాయర్ ఉన్నాయని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రైలు ప్రమాదంలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మార్చి 7 : రైలు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన కౌకుంట్ల రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకున్నది. రైల్వే ఎస్సై సయ్యద్ అక్బర్ తెలిపిన కథనం మేరకు గురువారం కౌకుంట్ల రైల్వే స్టేషన్ సమీపంలో మధ్యాహ్నం మహిళ మృతదేహాన్ని గమనించిన రైల్వే సిబ్బంది రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా, రైల్వే ఎస్సై సయ్యద్ అక్బర్ ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా దవాఖానకి తరలించినట్లు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడులు

మాగనూరు, మార్చి 7 : మండలంలోని కొత్తపల్లిలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై మహ్మద్ అబ్దుల్ ఖాదర్ గురువారం ప్రకటనలో తెలిపారు. పీఎస్ పరిధిలోని కొత్తపల్లి శివారులో కొందరు పేకాడుతున్నారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.3,200, మూడు మొబైల్స్, పేకముక్కలు స్వాధీనం చేసుకుని పీఎస్‌కు తరలించారు. గేమింగ్ యాక్ట్ ప్రకారం ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో 50 శాతం మహిళ లే..

• మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్



మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, మార్చి 7 : ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ 40-50 శాతం మహిళా ఉద్యోగులు విధులు నిర్వహించడం శుభ పరిణామమని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించగా కలెక్టర్ హాజరై మాట్లాడా రు. మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదన్నారు. మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. అనంతరం జువైనల్ జస్టిస్ బోర్డు మెంబర్ ఎస్తేర్ గ్రేస్ మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఆర్థికంగా ముందడుగు వేస్తూ ఒక శక్తిగా మారాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ శాఖల్లో ఉన్నత స్థాయిలో సేవలందిస్తున్న బీసీ సంక్షేమశాఖ అధికారి ఇందిర, డీసీవోఏ పద్మ, జేబీబీ మెంబర్లు గిరిజ, ఎస్తేర్ గ్రేస్, డీపీఎం నాగవల్లికలను ఘనంగా సత్కరించి వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అదేవిధంగా మహిళా పారిశుధ్య కార్మికులను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో నర్సింహులు, డీఈవో రవీందర్, డీడబ్ల్యూవో జరీనాబేగం, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

నవాబ్‌పేట, మార్చి 7 : మండలంలోని రుద్రారానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాంరెడ్డి కుటుంబసభ్యులను ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. రాంరెడ్డి సతీమణి ఇటీవల మృతి చెందగా ఎంపీ గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణగౌడ్, వెంకట్‌రాములు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

నారాయణపేట/ కృష్ణ, మార్చి 7 : లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ కలెక్టర్ సుశీల, ఎస్పీ సంగీతతో కలిసి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, వాటికి అనువైన స్థలాలను పరిశీలించారు. ఎక్లాస్‌పూర్, ఎర్రగుట్ట, జిలాల్‌పూర్ చెక్‌పోస్టులతోపాటు స్థలాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల వేళ డబ్బు, మద్యం, బంగారం అక్రమంగా తరలించకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. చెక్‌పోస్టులో ఉండే అధికారులు, సిబ్బందికి వసతి కల్పించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పేట డీఎస్పీ నల్లపు లింగయ్య, యాదగిరి డీఎస్పీ అరుణ్‌కుమార్‌కౌర్, సీఐలు రాంలాల్, భగవంత్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నవీద్, భాగ్యలక్ష్మిరెడ్డి, తాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిశీలించాలి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 7 : మున్సిపాలిటీలోని శ్రీరామ ల్యాండ్‌మార్క్ హస్సానూర్‌రోడ్డులో డ్రైనేజీ సమస్యను అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట అర్బన్ తాసీల్దార్, మున్సిపల్ కమిషనర్ ఉన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 7 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉమెన్ కప్-2023-24 ముగింపు కార్యక్రమానికి డీవైఎస్‌వో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఉచిత శిక్షణకు గడుపు పెంపు

మహబూబ్‌నగర్, మార్చి 7 : గ్రూప్-1 ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తు గడువును ఈ నెల 12 వరకు పెంచినట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ స్వప్న గురువారం ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో 50 నుంచి 60శాతానికి పైగా ఉత్తీర్ణత ఉండాలని సూచించారు. మరింత సమాచారం కోసం జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ మెట్టుగడ్డను సంప్రదించాలని తెలియజేశారు.

గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌లో పాలమూరుకు రెండోస్థానం

• రవాణాశాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆర్ఎం శ్రీదేవి

మంత్రి పొన్నం ప్రభాకర్‌తో అవార్డు అందుకుంటున్న ఆర్ఎం శ్రీదేవి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 7 : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్‌టీసీ) నిర్వహించిన గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ 2023-24లో రాష్ట్రస్థాయిలో మహబూబ్‌నగర్ రీజియన్ రెండోస్థానంలో నిలిచింది. గురువారం ఆర్టీసీ భవన్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌చే రూ.75వేల నగదు, అవార్డును మహబూబ్‌నగర్ ఆర్ఎం శ్రీదేవి అందుకున్నారు. అదేవిధంగా డిప్యూటీ ఆర్ఎంలు బాలూనాయక్, శ్యామలతోపాటు డిపో మేనేజర్లు సుజాత(మహబూబ్‌నగర్), సుధ(నారాయణపేట), ప్రసాద్(అచ్చంపేట), ఉమాశంకర్(కొల్లాపూర్), శ్రీకాంత్(కల్వకుర్తి), దేవరాజ్(నాగర్‌కర్నూల్), వేణుగోపాల్(వనపర్తి), మంజుల(గద్వాల), ఉషకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

సమాజంలో మహిళ ల పాత్ర కీలకం

• జడ్చర్ల కోర్టు జడ్జి లక్ష్మి

జడ్చర్ల టౌన్, మార్చి7 : సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని జడ్చర్ల ప్రిన్సిపాల్ కోర్టు జడ్జి లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో అదనపు కోర్టు జడ్జి మహ్మద్ ముదసిర్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యర్యంలో మహిళా న్యాయవాదులు, మహిళా సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో రాణించాలి

మిడ్జిల్, మార్చి 7 : మహిళలకు స్వేచ్ఛా యుత వాతావరణాన్ని కల్పిస్తేనే అన్ని రంగాల్లో రాణిస్తారని ఎంఈవో మంజులాదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ వద్ద మహిళా దినోత్సవాన్ని నిర్వహించి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం, ఎస్వో ఉన్నారు.

సభ్ కేంద్రంలో..

నారాయణపేట, మార్చి 7 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ ఉమర్ అన్నారు. గురువారం పట్టణంలోని సభ్ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్, న్యాయవాదులు నాగేశ్వరి, రఘువీర్‌యాదవ్, డీడబ్ల్యూవో నర్సింహారావు ఉన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, మార్చి 7 : మహిళలు సమాజానికి ఆదర్శం(రోల్ మోడల్)గా నిలవాలని ఎంపీడీవో శరత్‌చంద్రబాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలకేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో బుక్ కీపర్లు, ఐకేపీ సిబ్బంది మహిళలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం నాగరాజు, ఏపీవో రాజశేఖర్‌రెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ లిఖితారెడ్డి ఉన్నారు.

సీఎస్‌పీ కేంద్రంలో..

దామరగిద్ద, మార్చి 7 : మండల కేంద్రంలోని సీఎస్‌పీ కేంద్రంలో ఎస్‌బీఐ మేనేజర్ జైపాల్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీఎస్‌పీ మహిళా మీఎల్ఈ కల్పన పాల్గొన్నారు.

మరికల్‌లో

మరికల్, మార్చి 7 : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో మహిళా సిబ్బందిని గురువారం సన్మానించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సునీత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, మార్చి 7 : మండలకేంద్రంలో సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు వెంకటేశ్వరప్ప, నాగభూషణం, శివస్వామి, తేజస్విని, ఉపాధ్యాయులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు కృషి చేయాలి

మహబూబ్‌నగర్ : మహిళా అధ్యపకులను సన్మానిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్, మార్చి 7 : పట్టణంలోని శ్రీవాసవి డిగ్రీ, పీజీ కళాశాలల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొండస్వామి, అధ్యాపకులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై..

జడ్చర్ల/జడ్చర్ల టౌన్/నారాయణపేట టౌన్/నర్వ/రాజాపూర్/నవాబ్‌పేట/కోస్గి, మార్చి 7 : బూరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల, జడ్చర్ల సత్యం విద్యాలయంలో, నారాయణపేట సరస్వతి శిశుమందిర్, భైరంకొండ, నర్వ మండలం పాతర్‌చేడ్, నర్వ, యాంకి, కోస్గి మండలం గుండుమాల్‌లోని బలభద్రాయిపల్లి, రాజాపూర్ మండలం తిర్మలాపూర్, కుచ్చర్‌కల్, నవాబ్‌పేట మండలం తీగల్‌పల్లి, దొడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోబోల ప్రదర్శన అద్భుతం

• డీఈవో రవీందర్

రోబోలను పరిశీలిస్తున్న డీఈవో రవీందర్

మహబూబ్‌నగర్, మార్చి 7 : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక విద్య సహాయంతో నిర్వహించిన రోబో ప్రదర్శన అద్భుతమని డీఈవో రవీందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో రోబో ప్రదర్శన నిర్వహించగా డీఈవో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 7 : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కేంద్ర సాయుధ పోలీసు బలగాలు పాలమూరు జిల్లాకు గురువారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ వారిని ఆహ్వానించి, విధులను వివరించారు. కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ చిత్తరంజన్, ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, ఐటీబీపీ డిప్యూటీ కమాండెంట్ ఉన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట, మార్చి 7 : గురువారం పట్టణంలో జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాల అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్పీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ వీరసావర్కర్ చౌరస్తా, గణేశ్ మార్గ్, మెయిన్ చౌక్, సత్యనారాయణ చౌరస్తా, న్యూ బస్టాండ్, సీనియర్ సిటిజన్ పార్క్ గుండా కొనసాగింది. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, ఇన్‌స్పెక్టర్ కేసరిసింగ్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గండీడ్ మండలాన్ని వికారాబాద్‌లో కలపాలి

- హామీలను వెంటనే అమలు చేయాలి
- హోదాకు తగ్గట్లు సీఎం మాట్లాడడం లేదు..
- విలేకరుల సమావేశంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మహ్మదాబాద్, మార్చి 7 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం ఏర్పడి 90 రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంపై జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాడన్నారు. మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపి చార్మినార్ జోన్‌లో చేర్చుతామని బహిరంగసభల్లో రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటిఫికేషన్లు జారీ చేసి పరీక్షలు నిర్వహిస్తే నియామక పత్రాలిచ్చి ఉద్యోగాలు తామిచ్చామని చెప్పుకోవడం విడ్డూరమన్నారు. రూ.2లక్షల రుణమాఫీ ఏమైంది? రూ.4వేల పింఛన్, మహిళలకు రూ.2,500, రూ.500కే ఇస్తామన్న గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్, చేవెళ్ల, మహబూబ్‌నగర్ బహిరంగ సభల్లో తన హోదాకు తగ్గట్టు మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. కొందరు గిట్టనివారు బీఆర్ఎస్ నాయకులు పార్టీని వీడుతున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని, అలా జరిగే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. సమావేశంలో డైరెక్టర్ వెంకటయ్య, మాజీ సర్పంచులు వెంకట్రాంరెడ్డి, అంజిలయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజేశ్వర్, నాయకులు రాంచంద్రారెడ్డి, కేశవులు, వెంకటయ్య, సాయి, శివ ఉన్నారు.

రైతుబంధుపై ఏవోను నిలదీత

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి

భూత్పూర్, మార్చి 7 : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అధ్యక్ష తన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏవో మురళీధర్‌ను సభ్యులు రైతుబంధు రాలేదని నిలదీశారు. ఈ సందర్భంగా ఏవో మండల వ్యాప్తంగా 15వేల మంది రైతులకు గానూ 11వేల మందికి రైతు బంధు డబ్బులు వచ్చినట్లు తెలిపారు. మిగతావారికి వస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ ఏఈ మెథ్యూషల మాట్లాడేటప్పుడు సభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వం 200యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని ఎన్నికల సమయంలో తెలిపారు. 201యూనిట్ వస్తే మొత్తం 201యూనిట్‌కు బిల్లు కట్టించుకున్నట్లు సభ్యులు తెలిపారు. 200యూనిట్లు ఉచితంగా అన్నప్పుడు 200యూనిట్లు వదిలిపెట్టి 1 యూనిట్‌కు మాత్రమే బిల్లు కట్టించుకోవాలని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు రాకుండా మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను చేయించుకోవాలని, అదేవిధంగా గ్రామంలో ఉన్న గ్రామ పంచాయతీ బోర్లను మరమ్మతులు చేసుకోవాలని మిషన్‌భగీరథ ఏఈలు ప్రదీప్, ప్రశాంత్ తెలిపారు. ఈ 15వ తేదీవరకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఏ పథకం వచ్చినా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులతో కలిసి పని చేయించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, వైస్ ఎంపీపీ నరేశ్, ఎంపీవో శ్రీదేవి, కోఆప్షన్ ఖాజ, అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఒబేదుల్లాకొత్వాల్ సన్మానిస్తున్న దృశ్యం

ఒబేదుల్లా కొత్వాల్‌కు సన్మానం

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 7 : మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా గురువారం బాధ్యతలు చేపట్టిన ఒబేదుల్లా కొత్వాల్‌ను హైదరాబాద్‌లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ సన్మానించారు.

స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తుల స్వీకరణ

మహబూబ్‌నగర్, మార్చి 7 : విదేశాల్లో ఉన్నత విద్య (పోస్టు గ్రాడ్యుయేషన్) అభ్యసించేందుకు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ సంక్షేమశాఖ అధికారి పాండు గురువారం ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరానికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం (ఏఓపీఎన్)ద్వారా ఈ నెల 31వ తేదీలోగా telanganaepass.cgg.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థి తల్లిదండ్రుల ఆదాయం రూ.5లక్షలు మించకూడదని, గ్రాడ్యుయేషన్‌లో 60శాతం మార్కులు ఉండాలన్నారు. విద్యార్థి వయస్సు 35 ఏండ్లకు మించరాదని, జీఆర్ఈ/జీఎంఏటీ, టీఓఈఎఫ్ఎల్, ఐఈఎల్‌టీఎస్, పీటీఈ పాస్ అయ్యి అర్హులైన ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 0854 2-220020ను సంప్రదించాలని సూచించారు.

10న ప్రవేశ పరీక్ష

మహబూబ్‌నగర్, మార్చి 7 : జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాల శిక్షణ నిమిత్తం